10

# లోకపు ద్వేషము

## (యోహాను 15)

*"లోకము మిమ్మును ద్వేషించినయెడల మీకంటె ముందుగా నన్ను ద్వేషించెనని మీరెరుగుదురు. మీరు లోకసంబంధులైన యెడల లోకము తనవారిని స్నేహించును; అయితే మీరు లోకసంబంధులు కారు; నేను మిమ్మును లోకములోనుండి ఏర్పరచుకొంటిని; అందుచేతనే లోకము మిమ్మును ద్వేషించుచున్నది ... నన్ను ద్వేషించువాడు నా తండ్రిని కూడ ద్వేషించుచున్నాడు. ఎవడును చేయని క్రియలు నేను వారి మధ్య చేయకుండిన యెడల వారికి పాపము లేకపోవును; ఇప్పుడైతే వారు నన్నును నా తండ్రిని చూచి ద్వేషించియున్నారు. అయితే నన్ను నిర్హేతుకముగా ద్వేషించిరి – అని వారి ధర్మశాస్త్రములో వ్రాయబడిన వాక్యము నెరవేరునట్లు ఈలాగు జరిగెను" (18–25 వచనాలు).*

యేసు జీవితములోని భంగపుచ్చే మర్మాలలో ఒకటి ఈ ప్రశ్నలలో దాగియుంది: "యేసు యిస్తున్న రక్షణ నిమిత్తము లోకము ఆయనను ఎందుకు తెరిచిన హస్తాలతో, ఆత్మీయ ఆనందముతో, మరియు నిత్య కృతజ్ఞతలతో స్వీకరించలేదు?" ఆయన సత్యవంతుడై మానవుడు ఏమైయుండాలో అలా జీవించి మాదిరిని కనపరచినప్పటికీ లోకము ఆయనతో నిలిచియుండలేదు. లోకము ఆయనను తెలుసుకున్నప్పుడు, ఆయన ఎవరో లోకము చూచినప్పుడు మరియు ఆయన లోకానికి ఏమి తెస్తున్నాడో తెలుసుకున్నప్పుడు, లోకము వెంటనే ఆయనను రూపుమాపుటకు ప్రారంభించినది. వచ్చిన నిజమైన వెలుగును ఆర్పుటకు చీకటిలోకము ఎదురు చూచింది. ఇది ఎలా సాధ్యమవుతుంది? ఎవరైనా నీతిమంతుని మరియు సంపూర్ణ ప్రేమ రక్షకుని ఎలా నిరాకరిస్తారు? సత్యమును నిరాకరించుటవలన లోకము ఆయనను నిరాకరించినది.

వాస్తవము మరియు యేసు పట్ల కఠోరమైన ద్వేషము అనే విషయము యేసు మరణమునకు ముందు మేడగదిలో ఒక ముఖ్యమైన చర్చనీయాంశమైయుండెను. ఆయనను వ్యతిరేకించి, వెంటనే ఆయనను సిలువ వేయుటకు అపవాది స్వాధీనములో ఉన్న లోకమును ఎదుర్కొనుటకు అపొస్తలులను ప్రభువు భవిష్యత్తు కొరకు సిద్ధపరచవలసియుండెను. ఆయన లోకములో జీవించినట్లు అపొస్తలులు జీవించి యేసు అప్పగించిన పనిని కొనసాగించి ఆయన కార్యమును మోసి ముందుకు తీసుకెళ్లవలసియుండెను. లోకము దృఢముగా వారిని వ్యతిరేకించును, యేసును వ్యతిరేకించినట్లుగా వ్యతిరేకించును, మరియు వారు సిద్ధపరచబడవలసి యుండెను. యోహాను 15:18–25లో, మన ప్రభువు రాబోవు దాని కొరకు వారిని సత్తువ కల్గియుండునట్లు చేశాడు.

ఈ విషయమును యోహాను 15వ అధ్యాయంలో రికార్డు చేయబడిన ఇతర రెండు చర్చలతో యేసు కొనసాగించాడు. ఆయనలో ఉన్న జీవమును వారు కలిగియుండునట్లు ద్రాక్షవల్లి మరియు తీగెలు అనే ఉపమానము ద్వారా ఆయనలో ఉన్న జీవమును సూపించాడు. తీగెలు ద్రాక్షావల్లినుండి జీవమును పొందినట్లు వారుకూడ వారి జీవమును ఆయనయందు కనుగొనగలరు (1–8 వచనాలు). ఈ ఉపమానమునుండి ఆయనలో ఉన్న ప్రేమ విషయమై

మాట్లాడుతూ ఆ ప్రేమను వారు ఒకరియెడల ఒకరు కనుపరచవలెను. ఆ ప్రేమ వారి శిష్యత్వానికి చిహ్నమై యున్నది (9–17 వచనాలు) ఆయన వారి జీవమునకు మరియు ప్రేమకు మూల ఆధారము. తండ్రి ఆయనను ప్రేమించియున్నట్లు ఆయన వారిని ప్రేమించి నట్లే వారును ఒకరినొకరు ప్రేమించుకోవాలి. అప్పుడు – అవసరమునుబట్టి – లోకము వారి మీదికి తెచ్చు హింస మరియు ద్వేషమును వారికి తెలియజేయుటకు ఆయన ప్రారంభించాడు (18–25 వచనాలు). *వారు ఆయననుబట్టి ద్వేషింపబడు* భవిష్యత్‌ను ఎదుర్కొనవలసి యుండెను.

ఆ మేడగదిలో ఆయన వారితో చర్చించిన ప్రతి విషయము వారికి అత్యంత ప్రాముఖ్యత గలదై యుండెను. మృదుత్వము, సరిగానుండుట, మరియు వారికొరకు నిలిచియున్న కష్టాలను గురించిన పూర్తి అవగాహన కల్గియుండుటతో, వారు రాజ్యమును ప్రారంభించుటలో భాగమైయుంటున్నప్పుడు వారు జీవపు చీకటి వరగుండా వెళ్లవలసియుంటుందని దానికొరకు వారిని ఆయన సిద్ధపరచాడు.

ఎవరైనా క్రీస్తు శిష్యుడు అవ్వాలని తన మనస్సును సిద్ధిచేసుకుంటాడో అతని చుట్టు ఉండేవారు అతను నూతనమైన, అద్భుతమైన సాహసమునకు వెళ్లుచున్నప్పుడు అతనికి పూర్తి ప్రోత్సాహాన్నివ్వాలని మనము భావిస్తాము. శిష్యుల జీవితము అత్యంత ఘనమైనది మరియు ఎవరైనా జీవించగల్గుటకు ఫలభరితమైన మరియు ఘనమైన జీవితమనునది ఉంటే అది శిష్యుల జీవితమై యుండును. ఏ ఆత్మ ఈ జీవితమును పొందాలని కోరుకుంటుంటే అలాంటివారికి అతని చుట్టూ ఉన్న లోకం ధారాళముగా బలపరచి సహాయమును అందించవలెనుకదా? యేసు తన అపొస్తలులను హెచ్చరించాడు, ఫలితంగా, “కాదు, అది వ్యతిరేకముగా ఉంటుంది. లోకము మిమ్ములను వ్యతిరేకిస్తుంది. నేను ద్వేషింపబడినట్లు మీరు ద్వేషింపబడుదురు.” నమ్మకమైన క్రీస్తు శిష్యుడు యేసు తిరస్కరింపబడినట్లు తిరస్కరింప బడతాడు, మరియు అతడు అందుకు సిద్ధపడియుండాలి. అపవాది, లోకము, మరియు శరీరమువలన కలుగు ద్వేషాలతో అతడు చుట్టబడియుంటాడు.

## చాలాకాలంనుండి ఉన్న ద్వేషము

*క్రీస్తు శిష్యులను ద్వేషించిన ఈ ద్వేషం చాలా కాలం క్రితం దేవునిపై లేచింది. ఈ ద్వేషము యొక్క నిత్య పూర్వ చరిత్రలో దేవునిపై అపవాది జరిగించిన ద్వేషముంది.* దేవుని సంపూర్ణమైన ప్రణాళిక అపవాదికి అవమానమయ్యేను. అతడు దానిని తృణీకరించి, దానికి వ్యతిరేకముగా లేచి, అనేక మంది దేవదూతలను తనతో తీసుకెళ్లి, ఇప్పుడు వారు శాశ్వతమైన తీర్పుకొరకు ఎదురు చూస్తున్నారు (2 పేతురు 2:4). దేవుడు, సత్యమునకు మరియు నీతికి పుట్టుకయైనవాడు, పాపమును అనుమతించి అది ఉన్నప్పుడు దేవదూతలు మరియు మానవులు నీతిని అభివృద్ధి చేసుకొనుట వలన ఏది సత్యమో తెలిసికొని, వారి ఎదుగుదలలో మంచి విషయమై నీతిని ఎన్నుకొని అభ్యాసము చేయవలసియుంటారు.

అపవాది దేవునిని ఎదిరించినప్పుడు, అపవాది పాపమును ఉనికిలోనికి తెచ్చాడు. అపవాదికంటె పాపము ఘోరమైనది, అపవాది ఏమైయున్నాడో అలా ఉండుటకు పాపము కారణమైయుండెను. ఏదేనులోనికి పాపము ప్రవేశించుటతో, ఈ “వాయుమండల సంబంధమైన అధిపతి” (ఎఫెస్సీయులకు 2:2) నీతికి వ్యతిరేకముగా అతని యుద్ధమును

లోకములో ప్రవేశపెట్టాడు. ధనము మీద దాని వలన ఆనందముతో, దాని ప్రజలను మరియు దాని శక్తివలన కొంతవరకు లోకమును అతని ప్రభావము క్రిందికి తెచ్చుకున్నాడు.

అపవాది యేసును ద్వేషించుట వెనుక, అప్పుడు, దేవుని ద్వేషించే వైపున ఉన్నాడు. దేవుడు నీతిని, సత్యమును ప్రేమించు మరియు మంచితనము వలన అపవాది శక్తులను మెచ్చుకోడు లేదా కౌగిలించికోడు. మంచి జీవితమును ఎంతకాలము కోరుకోని హృదయమును పాపము సంపూర్తిగా సాధించుకుంటుంది, కాని దానికంటే – చెడు గుణములవలన వాస్తవముగా మంచి జీవితమును ద్వేషిస్తుంది.

## యేసు యెడల ద్వేషము

*దేవుని మంచితనము యెడల ఈ ద్వేషము యేసు పరిచర్య చేస్తున్నప్పుడు దాని చివరి పోరాటమునకు చేరినది.* తండ్రి పై ద్వేషము గొప్ప బలముతో యేసు మీదికి వచ్చెను. ఎందుకనగా, ఆయనే తండ్రితో ఉన్నవాడు గనుక. నిజమైన వెలుగు లోకమునకు యిచ్చుటకు ఆయన తండ్రిచేత పంపబడ్డాడు. ఆయన తన భూసంబంధమైన జీవితంలో, లోకమును జయించుటకు తండ్రి చిత్తమును నేర్చుకొన్నాడు. ఆయన జీవించిన నీతి యుక్తమైన జీవితం లోకములోని చెడుతనమును తీర్పు తీర్చెను. దేవుని స్వభావమును ప్రదర్శించుట ద్వారా మరియు దేవుని శాశ్వత ప్రణాళికను తెలియజేశాడు, మరియు లోకములోని చెడును ముందుగా ఎన్నడు లేపబడనంతగా లేపాడు.

మేడగదిలో, చెడుగును జయించే హృదయాలకు తన పరిచర్య ఏమిటో అనే వాస్తవమును యేసు తన అపొస్తలులకు బయలుపరిచాడు,

> ఎవడును చేయని క్రియలు నేను వారి మధ్య చేయకుండినయెడల, వారికి పాపము లేకపోవును; ఇప్పుడైతే వారు నన్నును నా తండ్రిని చూచి ద్వేషించియున్నారు. అయితే నన్ను నిర్హేతుకముగా ద్వేషించిరి – అని వారి ధర్మశాస్త్రములో వ్రాయబడిన వాక్యము నెరవేరునట్లు ఈలాగు జరిగెను (15:24, 25).

లోకము యేసు నీతిని చూచినప్పుడు అది ఆయనను నిరాకరించుటకు ప్రారంభించెను.

యేసు దేవుని సత్యమని, మరియు ఈ దేవుని సత్యం అపవాది క్రియలు లయపరచునని ఏ సందేహం లేకుండ యేసు నిరూపించాడు. ఎందుకనగా యేసు లోకములో ప్రవేశించుటవలన అన్ని గొప్ప పోరాటములు ఉద్భవించెను – మంచికి చెడుకు మధ్య శతృత్వము, సత్యము మరియు అసత్యము, ప్రేమ మరియు ద్వేషములకు పోరాటములు ఉద్భవించెను. యేసు తెచ్చిన స్పష్టమైన సత్యమును తిరస్కరించుట గొప్పదైన పాపము. లోకము చీకటిలో జీవించెను మరియు చీకటి శక్తుల కొరకు జీవించెను; యేసు ప్రకాశమానమైన నిరీక్షణ, మంచితనము, మరియు ప్రేమ అనువాటిలో, వాటికొరకు జీవించెను. యేసుని వెలుగు లోకము మీద ప్రకాశించినప్పుడు, అపవాది శక్తులు బలమైన శక్తితో ఎదిరించెను. వెలుగు పాపమునకు మరణమును కోరినందున పాప ప్రపంచం వెలుగును ద్వేషించెను తిరస్కరించెను మరియు దానిని నశింపజేయుటకు చేయి ఎత్తెను. ఈ ప్రచండమైన ద్వేషము వెనుకనుండి, "మరణమునకు పోట్లాట" యేసుకు వ్యతిరేకముగా చేసెను. ఆయన లోపరహితమైన జీవితము ఒక తీర్మానమును బలవంతముగా చేసెను. ఎవరు ఈ యుద్ధ భూమిలో తటస్థముగా

ఉండలేరు. ప్రతి ఒక్కరు ఆయనను ప్రేమిస్తారు లేదా ద్వేషిస్తారు, సేవిస్తారు లేదా సిలువ వేస్తారు, ఆరాధించుతారు లేదా అపవాదికి అతని శక్తిని ఆరోపిస్తారు.

లోకము ఒకసారిగా ఆయన పనులను చూచినప్పుడు, మనఃపూర్వకముగా యుద్ధము ప్రారంభమాయెను. ఆయన పనులను అంగీకరించాలి లేదా వ్యతిరేకించాలి. చెడ్డ ఎన్నిక ఆయనను తిరస్కరించుటయైయుండెను. చీకటి లోకము యేసు ఎవరో మరియు ఆయన ఏమి చేసెనో చూచెను మరియు ఆయనను రూపుమాపుటకు ప్రారంభించెను. "నిర్హేతుకముగా వారు నన్ను ద్వేషించిరి" అని యేసు చెప్పాడు. ఆయన సత్యమును, జీవమును మరియు ప్రేమయైయుండెను; ఆయనలో పాపము లేదు. యేసును తిరస్కరించువారు ఆలా చేయుటకు సరియైన కారణము లేదు. వారు వెలుగును గాక చీకటిని కోరుటవలన యేసును అందరు తిరస్కరించారు. యేసుకు సంబంధించి ఇది జరిగెను, మరియు సాతానుచే పాలన చేయబడి మరియు నడిపించబడు లోకంలో కూడ యిదే వాస్తవం.

## యేసు అనుచరులను ద్వేషించెను

*శిష్యులు, క్రీస్తు అనుచరులుగా, క్రీస్తు పై బడినట్లు వారిమీదకి కూడ ద్వేషము వస్తుంది.* తండ్రిని గురించిన వాస్తవము ఏమిటో యేసుని గురించి కూడ అదే వాస్తవం; యేసుకు తండ్రి; మరియు యజమానుడైన యేసు గురించిన సత్యం ఏదో అది ఆయనను అనుసరించు శిష్యుల విషయంలో కూడ అదే వాస్తవం: యేసును సిలువ వేయుటకు నడిపించిన ద్వేషం, నానా సమయములో, నానా విధాలుగా, ఆయన కొరకు జీవించి, సేవిస్తున్న శిష్యులపై కూడ పడ్డాయి. ఆయన లోకములో ఉన్నట్లు, శిష్యులు లోకంలో ఉంటారు. యేసు ఇలా చెప్పాడు.

> లోకము మిమ్మును ద్వేషించినయెడల మీకంటే ముందుగా నన్ను ద్వేషించెనని మీరెరుగుదురు మీరు లోకసంబంధులైన యెడల లోకము తనవారిని స్నేహించును; అయితే మీరు లోక సంబంధులు కారు; నేను మిమ్మును లోకమునుండి ఏర్పరచుకొంటిని; అందుచేతనే లోకము మిమ్మును ద్వేషించుచున్నది. – దాసుడు తన యజమానుని కంటె గొప్పవాడు కాడని నేను మీతో చెప్పిన మాట జ్ఞాపకము చేసికొనుడి. లోకులు నన్ను హింసించిన యెడల మిమ్మును కూడ హింసింతురు; నా మాట గైకొనినయెడల మీ మాట కూడ గైకొందురు. అయితే వారు నన్ను పంపిన వానిని ఎరుగరు గనుక నా నామము నిమిత్తము వీటన్నిటిని మీకు చేయుదురు (యోహాను 15:18–21).

లోకము వారిని ద్వేషించుటను బట్టి ఆశ్చర్యపోకుడని ఆయన అపొస్తలులకు చెప్పాడు, కాని ద్వేషమునకు కారణమును గుర్తించుమని చెప్పాడు. అలాంటి వ్యతిరేకము మనకు ఎదురైనప్పుడు మనము క్రీస్తుకు చెందినవారమై యున్నందువల్ల మనము ద్వేషింపబడుచున్నామని అర్థము చేసుకొనవలసిన వారమైయున్నాము. మనలను ద్వేషించువారు తండ్రిని ఎరుగరు లేదా లోకములో వాస్తవముగా తండ్రి ఏమి చేయుచున్నాడో ఎరుగరు. అపొస్తలులు లోకస్తులైయుంటే, లోకము వారిని ద్వేషించియుండేది కాదు. లోకము తన వారిని ద్వేషించదు. ఎందుకది ద్వేషించదు? (15:19 చూడుము.) ఎలాగైనప్పటికి, ప్రభువు వారిని లోకమునుండి బయటకు పిలిచినప్పుడు మరియు అప్పుడు వారిని లోకములోని తప్పును బట్టి పాపులకు సత్యమును మరియు జీవమును ఇచ్చుటకు పంపెను, లోకము అపొస్తలులకు వ్యతిరేకముగా యుద్ధము ప్రారంభించింది. యజమానుడు ఏమి ఎదుర్కొన్నాడో దానినే క్రీస్తు

సేవకులు కొంతవరకు ఎదుర్కొంటారు, "లోకులు నన్ను హింసించినయెడల మిమ్మును కూడ హింసింతురు" (15:20) అని యేసు చెప్పాడు.

లోకములో ఎవరైనా యేసు అనుచరులు తెచ్చిన సమాచారమును విన్నారా? అవును, కొద్దిమంది వింటారు. ప్రభువు ఇలా చెప్పాడు, "వారు నా మాట వింటే, మీ మాట కూడ వింటారు" కొద్దిమంది యేసును అంగీకరించినట్లు కొందరు అపొస్తలుల బోధకు విధేయులౌతారు. దేవుని వాక్యమును నేడు ప్రకటించినప్పుడు లోకములోని కొందరు ప్రత్యుత్తరమిస్తారు. అయినప్పటికి, లోకము తానే, దుష్టత్వము అంతటితో నిండియున్నది, దాని చెడ్డమార్గములు మరియు కోరికలు, మార్చబడవు, అది తనను తానే సొంతగా ప్రతివాదము చేసే విధానంలో ఉంటుంది, దానిని చక్కపరచి వెలుగునొద్దకు తెచ్చువారి పైబడే స్థితిలో ఉంటుంది.

## ముగింపు

లోకంలోనుండి రక్షింపబడిన శిష్యుడు దానిలో ప్రవేశించి మరియు లోకమును రక్షించే ప్రయత్నంలో ఉంటాడు. యేసు తన శిష్యులను పంపాడు, మనము వెళ్ళాలి. మనము ప్రేమతో వెళ్లాలి, కాని మనము చేసేదానికి ద్వేషింపబడుతాము మరియు తృణీకరించబడుతాము. కొందరు సత్యమునొద్దకు వస్తారు కొందరు దానిని అలక్ష్యం చేస్తారు, మరియు ఇతరులు దానిని ద్వేషించి తిరస్కరిస్తారు, ఏ శిష్యుడు ద్వేషింపబడాలని కోరుకోడు కాని రక్షణ సమాచారము మనకు తెలుసు – సువార్త – తప్పక లోకమునకు చెప్పాలి, అది తరచుగా దౌర్జన్యముగా అలక్ష్యము చేసినప్పటి చెప్పాలి.

---

*"వారికి నీ వాక్యమిచ్చియున్నాను. నేను లోకసంబంధిని కానట్టు వారును లోక సంబంధులు కారు గనుక లోకము వారిని ద్వేషించును. నీవు లోకములోనుండి వారిని తీసికొనిపోమ్మని నేను ప్రార్థించుట లేదు గాని దుష్టుని నుండి వారిని కాపాడుమని ప్రార్థించుచున్నాను. నేను లోకసంబంధిని కానట్టు వారును లోకసంబంధులు కారు. సత్యమందు వారిని ప్రతిష్ఠ చేయుము; నీ వాక్యమే సత్యము నీవు నన్ను లోకమునకు పంపిన ప్రకారము నేనును వారిని లోకమనకు పంపితిని వారును సత్యమందు ప్రతిష్ఠ చేయబడునట్లు వారికొరకై నన్ను ప్రతిష్ఠ చేసికొనుచున్నాను" (యోహాను 17:14-19).*

*"లోకము తన దేవుని కలిగియుంది; దాని మతమును, ఏదేను గేటువద్ద మొదట కయీనుద్వార స్థాపించినది; దాని రాకుమారుడు, మరియు కోర్టు మరియు చట్టములు; సూత్రములు మరియు విధులు; దాని సాహిత్యము మరియు దాని సంతోషమును ఆది కల్గియున్నది. అది విచిత్రమైన ఆత్మవలన ప్రబలమై అపొస్తలులు చెప్పినట్టు [1 యోహాను 2:15, 16] మోహము లేదా సంప్రదాయము ... అంటురోగము, పలుకుబడి, ఆడంబరము మంత్రవిద్యా; కట్టుకథయైన సూదంటురాయి పర్వతము, ఇనుప పాత్రలను ఆకర్షించినట్లు, మరియు ప్రస్తుతము కలపలోని మేకులను లాగినట్లు అలా మొత్తము కట్టడము నిస్సహాయముగా, నిరాకారపు ముద్దవలె అలలలో పడుతుందని మనకు గుర్తుచేస్తుంది. లోకాన్ని పూజించే వారు తెలివికి సంబంధించిన వస్తువులకు, కంటికి కనబడేవాటికి మరియు అనిత్యమైన వాటికి అంటుకొంటారు. అవి అత్యంత భయానకమైన పేదరికము, మరియు అవమానమును కల్గియుండి; ఇవి వాటి ముఖ్యమైన చెడు పనులను తలంచును, వాటిని ఏవిధముగానైన విసర్జించాలి; లేనియెడల అవి ప్రాముఖ్యమైనవిగానూ మంచిగాను, సంపన్నముగా, ఆనందముగా మరియు గౌరవ ప్రదముగా తలంచబడుతాయి."[1]*

సూచన

[1]F. B. Meyer, *Gospel of John* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1950), 275-76.